రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



# ఈదురుగాలులతో వడగళ్ల వాన

## నేలకొరిగిన చెట్లు, స్తంభాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

ఎండ వేడిమికి తాళలేక ఉక్కిరిబిక్కిరి అవు తున్న నగర ప్రజలకు వరుణుడు సాంత్వనపరి చాడు. ఆదివారం ఉదయం నుంచి ఎండలు దంచి కొట్టగా పలు ప్రాంతాల్లో అకస్మాత్తుగా ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వానపడింది. ఈ వర్షానికి పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోక లకు అంతరాయం ఏర్పడింది. వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. కూకట్ పల్లి, మూసాపేట, జేఎన్టీయూ, నిజాంపేట్, కేపిహెచ్‌బి, జీడిమెట్ల ప్రాంతాల్లో వడగళ్ల వాన కురిసింది. సుచిత్రా సర్కిల్, కొంపల్లి పరిసర ప్రాంతాల్లో వడగండ్ల వాన కురిసింది. సికింద్రా బాద్, తిరుమలగిరి, అల్వాల్, మియాపూర్, చందానగర్, సూరారం, షాపూర్‌నగర్, బాలా నగర్, బోయిన్‌పల్లి, దుండిగల్‌లోనూ వాన కురిసింది. ఎల్బీనగర్‌తోపాటు మీర్‌పేట్, కర్మాన్ ఘాట్ పరిసర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపు లతో కూడిన వర్షం కురిసింది. భారీ వర్షానికి కొన్ని చోట్ల వడగండ్లు ఇంట్లోకి సైతం వచ్చి పడ్డాయి. చింతల్‌లోని పద్మానగర్ లో ఈదురు గాలుల దాటికి భారీ వృక్షం నేలకూలింది. దీంతో రెండు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పలు ద్విచక్రవాహనాలు ధ్వంసమయ్యాయి. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.

## జూబ్లీహిల్స్ హోటల్‌లో కుళ్లిన మాంసం

**జూబ్లీహిల్స్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్‌లోని ఒక ప్రముఖ హోటల్‌లో కుళ్లిన మాంసాహారం వడ్డించడంతో కంగుతిన్న కస్టమర్ పోలీసు లను ఆశ్రయించాడు. వివరాల్లోకి వెళితే.. జూబ్లీహిల్స్‌లోని తెలుగు మీడియం హోటల్‌కు వెళ్లిన ఒక కస్టమర్ మటన్ కూర ఆర్డర్ ఇచ్చారు. ఎంతో ఆశతో మటన్ నోట్లో పెట్టుకోగా అది కుళ్లిన వాసన వచ్చింది. దీంతో కంగుతిన్న కస్టమర్ హోటల్ నిర్వాహకులను నిలదీశాడు.

# బిల్లుల భారం ఖిలాస్






**జిల్లెడు చౌదరిగూడలో గృహజ్యోతి ధగధగ..**

**మండలంలో 4,142 ఇళ్లకు జీరో బిల్లులు!**

**200 యూనిట్ల లోపు వాడే పేదల ఇళ్లలో సంబురం**

**ఉచిత విద్యుత్ కోసం రూ. 1.79 కోట్లు చెల్లించిన సర్కార్**

**పేదవాడి ఇంట విద్యుత్ వెలుగులు నింపడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం జిల్లెడు చౌదరిగూడ మండలంలో విజయవంతంగా కొనసాగుతోంది. ఎన్నికల వేళ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందిస్తుండటంతో సామాన్య ప్రజల దశాబ్దాల కల నెరవేరుతోంది. నెలాఖరు రాగానే బిల్లు ఎంత వస్తుందో అని భయపడే పరిస్థితి నుంచి, నేడు చేతిలో జీరో బిల్లు చూసుకుని లబ్ధిదారులు మురిసిపోతున్నారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, మండలంలోని 4,142 గృహాలకు గాను ఏకంగా రూ. 1.79 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసి ప్రజా సంక్షేమం పట్ల తన చిత్తశుద్ధిని చాటుకుంది.**

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం ప్రస్తుతం 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడుతున్న ప్రతి ఒక్కరికీ ఉచితంగా విద్యుత్తును సరఫరా చేస్తోంది. దీంతో గ్రామాల్లోని నిరుపేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతోంది. గతంలో ప్రతి నెలా విద్యుత్ బిల్లులు చెల్లించిన వినియోగదారులు, ప్రస్తుతం తమకు జీరో బిల్లు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం తమకు ఎంతో సహకరిస్తుందని వారు పేర్కొంటున్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు ఇప్పటి వరకు గృహజ్యోతి పథకం ద్వారా ప్రభుత్వం చెల్లించిన నిధుల వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చేగిరెడ్డి ఘనాపూర్ గ్రామంలో 171 గృహాలకు రూ. 7,920లను ప్రభుత్వం చెల్లించింది. అలాగే చలివేంద్రంపల్లి గ్రామంలో 24 గృహాలకు రూ. 61 వేలు, చెన్నారెడ్డిగూడ గ్రామంలో 38 గృహాలకు రూ. 1.78 లక్షలు, చౌదరిగూడ గ్రామంలో 460 గృహాలకు రూ. 19.08 లక్షలు, ఎదిర గ్రామంలో 182 గృహాలకు రూ. 7.29 లక్షలు, ఎల్కగూడ గ్రామంలో 133 గృహాలకు రూ. 1.12 లక్షలు ప్రభుత్వం అందజేసింది. గాలిగూడ గ్రామంలో 297 గృహాలకు రూ. 11.68 లక్షలు, గుంజల్పహాడ్ గ్రామంలో 146 గృహాలకు రూ. 5.54 లక్షలు, గుర్రంపల్లి గ్రామంలో 206 గృహాలకు రూ. 10.06 లక్షలు, ఇంద్రానగర్ గ్రామంలో రూ. 5.5 లక్షలు, జాకారం గ్రామంలో రూ. 7.02 లక్షలు, కాస్లాబాద్ గ్రామంలో 46 గృహాలకు రూ. 2.41 లక్షలు, 92 గృహాలకు రూ. 3.1 లక్షలు, లక్ష్మీదేవిపల్లి గ్రామంలో రూ. 6.09 లక్షలు, ముష్టిపల్లి గ్రామంలో 285 గృహాలకు రూ. 11.16 లక్షలు, పెద్దమ్మగడ్డ తండాలో 2 గృహాలకు రూ. 27 వేలు, పీర్జాపూర్ గ్రామంలో 205 గృహాలకు రూ. 7.65 లక్షలు, రావిర్యాల గ్రామంలో 164 గృహాలకు రూ. 7.42 లక్షలు, తుమ్మలపల్లి గ్రామంలో 282 గృహాలకు రూ. 11.47 లక్షలు, తూంపల్లి గ్రామంలో 110 గృహాలకు రూ. 5.32 లక్షలు, వనంపల్లి గ్రామంలో 103 గృహాలకు రూ. 4.84 లక్షలు, వీరసముద్రం గ్రామంలో 15 గృహాలకు రూ. 1.53 లక్షలు, వీరన్నపేట గ్రామంలో 349 గృహాలకు రూ. 17.6 లక్షల రూపాయలను ప్రభుత్వం చెల్లించింది. మండలంలోని మొత్తం 4,142 గృహాలకు గాను ఇప్పటివరకు రూ. 179.28 లక్షల రూపాయలను ప్రభుత్వం చెల్లించినట్లు అధికారులు తెలిపారు. గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారుల వద్ద ప్రతి నెలా బిల్లులు తీస్తామని ఏఈ నర్సింహులు తెలిపారు. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్తును వినియోగిస్తున్న వారికి జీరో బిల్లు వస్తుందని, ఈ మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ఆయన పేర్కొన్నారు. అయితే, 200 యూనిట్లకు పైబడి విద్యుత్ వినియోగించిన వారు మాత్రం బిల్లులు చెల్లించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గృహజ్యోతి పథకం ద్వారా ప్రతి నెలా ఉచిత విద్యుత్ అందడం పట్ల మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మృత్యుపాశం..తీరని శోకం



రోదిస్తున్న మృతుల బంధువులు



ఈత సరదా తీర్చుకోవటానికి వెళ్లి విగత జీవులుగా మారిన విద్యార్థులు, (ఇన్‌సెట్) ఉమన్ ఫైల్ ఫోటో



విద్యార్థుల మృతితో విషాదంలో గ్రామస్తులు

## చెరువులో మునిగి ఇద్దరు చిన్నారుల మృతి డబిల్పూర్ గ్రామంలో విషాదం

**ఆరుగురు స్నేహితులు.. ఆదివారం సెలవు.. వేసవి ఎండల నుంచి ఉపశమనం కోసం చెరువులో కేరింతలు.. కానీ ఆ సంతోషం కాసేపైనా నిలవలేదు. చెరువు గర్భంలో మృత్యువు దాగి ఉందని తెలియక నీటిలోకి దిగిన ఇద్దరు చిన్నారులు, చూస్తుండగానే నీట మునిగి అనంత వాయువుల్లో కలిసిపోయారు. ఆడుతూ వెళ్లిన పిల్లలు శవాలై తిరిగి రావడంతో డబిల్పూర్, మునీరాబాద్ గ్రామాలు కన్నీటి సంద్రమయ్యాయి.**

**మేడ్చల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** పరీక్షలు అయిపోయిన సంతోషం.. వేసవి ఎండల నుంచి ఉపశమనం కోసం సరదాగా ఈతకు వెళ్లాలన్న ఆ చిన్నారుల ఆశ వారి పాలిట మృత్యుపాశమైంది. మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్పూర్ గ్రామంలో ఆదివారం జరిగిన సంఘటన రెండు కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చింది. మునీరాబాద్ గ్రామానికి చెందిన ఉమన్ (14), డబిల్పూర్‌కు చెందిన ఇర్ఫాన్ (12) మరో నలుగురు స్నేహితులతో కలిసి గ్రామానికి సమీపంలోని ఇస్కాన్ టెంపుల్ పక్కన ఉన్న చెరువుకు స్నానానికి వెళ్లారు. చెరువులో నీటి అడుగున ఉన్న లోతైన గుంతలు తెలియక వారు నీటిలోకి వెళ్లారు. ఒక్కసారిగా ఉమన్, ఇర్ఫాన్ నీట మునిగిపోవడంతో తోటి పిల్లలు కేకలు వేశారు. స్థానికులు వెంటనే స్పందించి వారిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.

**కలిచివేస్తున్న విషాదం**

ఉమన్ తన అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటూ మేడ్చల్‌లోని నాగార్జున స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. అల్లారుముద్దుగా పెంచుకుంటున్న మనవడు కళ్లముందే లేకుండా పోవడంతో ఆ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. అటు ఇర్ఫాన్ స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. చేతికి అందివస్తారనుకున్న బిడ్డలు విగతజీవులుగా పడి ఉండటం చూసి గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

**చెరువుల్లో ఇష్టారాజ్యంగా గుంతలు**

చెరువుల్లో ఇష్టారాజ్యంగా గుంతలు తీసి వదిలేయడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో గిర్మాపూర్, పూడూర్ వంటి గ్రామాల్లోనూ ఇలాంటి ఘటనలు పునరావృతమయ్యాయి. వేసవి కాలంలో పిల్లలు నీటి ప్రదేశాలకు వెళ్లేటప్పుడు తల్లిదండ్రులు, పెద్దలు అప్రమత్తంగా ఉండాలని ఈ సంఘటన హెచ్చరిస్తోంది. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



యోగాసనాలు చేయిస్తున్న అభ్యాసకులు

# యోగాతో ఆరోగ్య యోగం

**వికారాబాద్, ప్రభాతవార్త :** ఆరోగ్యాన్ని మెరుగు పరిచే దివ్య ఔషధం అని, యోగా ప్రతినిత్యం చేయడంతో పాటు ఆహార నియమాలు తప్పక పాటించాలని, యోగా గురువులు క్యాసాని అనంతయ్య, నారాయణ రాథోడ్ లు అన్నారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కొనసాగుతున్న ఉచిత యోగా సాధన శిక్షణ శిబిరంలో వారు యోగాసనాలు చేసి శిక్షన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతినిత్యం పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఉచిత యోగా శిక్షణ తరగతులలో పట్టణ ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి నినయతం ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు యోగా సాధన ఉచిత శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ప్రతినిత్యం యోగా శిక్షణలో పాల్గొని ఆసనాలు చేయడంతో పాటు అమృత ఆహారం స్వీకరించి ఆహార నియమాలు పాటిస్తేనే యోగా సత్ఫలితాలు ఇస్తుందన్నారు. ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దివ్య ఔషధంలా అమృత ఆహారం పని చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ ఉచిత యోగా శిక్షణలో పాల్గొని ఆరోగ్యాన్ని మెరుగు పర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు యోగాఅభాసకులు పాల్గొన్నారు.



అమృతాహారం వడ్డిస్తున్న నిర్వాహకులు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**పెద్దేముల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** సరిగ్గా వారం రోజుల క్రితం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకున్న సంఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం పాలైన విషయం తెలిసిందే. అది మరువక ముందే ఆదివారం పెద్దేముల్ మండలం సిద్దన్నమడుగుతాండా సమీపంలో మరో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించి తండ్రి, కూతురుకు తీవ్రగాయాలు కాగా, అన్న కుమారుడికి స్వల్పగాయలలైన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ ప్రశాంత్‌వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం..పెద్దేముల్ మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన చింతల్ సంజీవ తన మోటార్ బైక్‌పై తన కుమార్తె భవాని (10 సంవత్సరాలు 5వ తరగతి), తన అన్న కుమారుడు ఆకాష్ (7వ తరగతి)లను గొట్లపల్లి మాడల్ స్కూల్‌లో నిర్వహిస్తున్న ప్రవేశ పరిక్షకు తీసుకెళుతుండగా సిద్దన్నమడుగుతాండా సమీపంలో ఎదురుగా వస్తున్న ఓమ్లానాయక్‌తాండాకు చెందిన బొలేరో వాహనంను డ్రైవర్ అతివేగంగా ఆజాగ్రత్తగా నడిపిస్తు వారి బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో చింతల్ సంజీవకు ఎడమ కాలుకు ఫ్రాక్చర్ కాగా, అతని కుమార్తె భవానికి కుడి కాలు ఫ్రాక్చర్ అయింది. ఆకాష్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. గాయపడిన వారిని వెంటనే తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదానికి కారణమైన బొలెలో వాహనం డ్రైవర్‌పై కేసునమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## కేబుల్ బ్రిడ్జిపై వ్యక్తిని ఢీకొన్న బెంజ్ కారు

### చికిత్స పొందుతూ మృతి

**మాదాపూర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కేబుల్ బ్రిడ్జిపై నిలిచి ఉన్న వ్యక్తిని అతివేగంగా వచ్చిన బెంజ్ కారు ఢీకొనడంతో ఆయన ప్రాణాలు కోల్పోయాడు.

మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ కథనం ప్రకారం ఘట్‌కేసర్‌కు చెందిన శ్యామ్‌రాజ్(32) న్యూహాఫీజ్‌పేట్ అదిత్యనగర్‌లో నివసిస్తూ వ్యాపారం నిర్వహి స్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున సుమారు 3.15 గంటల సమయంలో దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జిపై నిలిచి వుండగా, జూబ్లీహిల్స్ నుంచి ఐకియా వైపు వెళ్తున్న బెంజ్ కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్యామ్ రాజ్‌ను స్థానికులు వెంటనే మాదాపూర్‌లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ సాయంత్రం 4 గంటల సమయంలో ఆయన మృతి చెందాడు. అనంతరం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య సహజ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## సర్కారు చెప్పేది 24 గంటలు..

# ఇచ్చేది 18 గంటలే!

### చేతికచ్చిన పంట నోటికాడికి వస్తలేదు.. విద్యుత్ కోతలపై రైతుల నిరసన

**శామీర్‌పేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** వరి పంటలు చేతికి అందుతున్న తరుణంలో వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో కోతలు విధించడం వల్ల బోర్ల నుంచి నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి దాపురిస్తోందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద కేశవరం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొంపల్లి భూమేశ్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు రైతులు నిరసన చేపట్టారు. ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రోజుకు కేవలం 18 గంటలు మాత్రమే పలు దఫాలుగా విద్యుత్ అందుతోందని వారు వాపోయారు. ఈ ఇచ్చే 18 గంటల్లో కూడా మళ్లీ గంటల తరబడి కోతలు విధిస్తుండటంతో వరి పంటలు చివరి దశలో ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం చేతికి వచ్చే సమయంలో ఇలాంటి కోతల వల్ల రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని, పంటలకు నీరు అందేలా అధికారులు తక్షణమే స్పందించాలని వారు కోరారు. అలియాబాద్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని కేశవరం గ్రామ రైతులు తమ సమస్యలను వివరిస్తూ శామీర్పేట విద్యుత్ తిదీనికి అందజేయవలసిందిగా సబ్‌స్టేషన్ సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేశారు. పంటలు ఎండిపోకుండా నిరంతరం 3ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బి. చిత్తారి, జి. ఇంద్రసేనారెడ్డి, పి. మల్లేశ్, కె. కృష్ణ, కె. యాదగిరి, కె. రవీందర్ మరియు ఇతర రైతులు పాల్గొన్నారు

**నిరంతరాయంగా 3ఫేజ్ కరెంట్ ఇవ్వాలని డిమాండ్ సబ్‌స్టేషన్ ముట్టడిలో అన్నదాతల డిమాండ్!**



అధికారులకు వినతిపత్రాన్ని అందజేస్తున్న రైతులు

# సాంకేతిక యంత్రాలను వినియోగించుకోండి



**కుల్కచర్ల, ఏప్రిల్19, ప్రభాతవార్త:** తెలంగాణ రైతంగం వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక యంత్రాలను వినియోగించడం లాభదాయకమని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు అందుబాటులోకి తెచ్చిన మందు పిచికారి డ్రోన్‌ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రైతులు వ్యవసాయంలో కొత్త పంతలు తొక్కుతున్నారని, అధునిక పద్దతిలో వ్యవసాయం చేయడం మూలంగా సమయం పెట్టుబడి ఆదా అవుతుందని అన్నారు. రైతులు పరికాలను వినియోగించుకోవాలని సూచించారు.

**ఎమ్మెల్యేతో పాటు పలువురికి గాయాలు**

పిఎసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు అందుబాటులోకి తెచ్చిన మందు పిచికారి డ్రోన్ ను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అపరేటింగ్ చేస్తున్న క్రమంలో డ్రోన్ పైకి లేస్తున్న క్రమంలో ఒక్కసరిగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి పక్కన ఉన్న మాజి అధ్యక్షులు పెంటమిది వెంకటయ్య గౌడ్‌కు, రాంపూర్ సర్పంచ్ తిరుపతయ్యతో పాటు పలువురికి గాయాలు అయ్యాయి వెంటనే గాయాలు తగిలిన వారిని పరిగి ఆసుపత్రికి తరలించారు.




బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అరుణబహుగుణ

## ఉన్నత స్థాయిలో స్థిరపడాలి

### విద్యార్థులకు నేషనల్ పోలీస్ అకాడమీ రిటైర్డ్ డైరెక్టర్ హితవు

**షాద్‌నగర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని నేషనల్ పోలీస్ అకాడమీ రిటైర్డ్ డైరెక్టర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి మహిళా ఐపీఎస్ అరుణ బహుగుణ అన్నారు. ఆదివారం ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని బూర్గుల పంచాయతీ పరిధిలో ఉన్న ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు, బూర్గుల గ్రామ మాజీ సర్పంచ్ బూర్గుల నరసింగ రావు కుటుంబ సభ్యులు కపిల్ రాజారావు మెల్కోటి జ్ఞాపకార్థంగా బూరుగడ్డ తండా, కడియాలకుంట, బూర్గుల, కాశిరెడ్డిగూడ గ్రామాల్లో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు కథల పుస్తకాల పంపిణీ కార్యక్రమాలని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రగతి వెల్ఫేర్ అధ్యక్షులు డా. అలోక్ అగర్వాల్ ఆధ్వర్యంలో కాశిరెడ్డిగూడలో 135బ్యాగ్‌లను, బూర్గులలో 275 బ్యాగులను, కడియాలకుంటలో 42 బ్యాగులను, బూర్ గడ్డ తండాలో 82 బ్యాగ్‌లను, పంపిణీ చేశారు. అనంతరం మిగతా ఉమ్మడి బూర్గుల గ్రామ పంచాయతీ మొత్తంలో 1000 బ్యాగులు విద్యార్థులకి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ నేషనల్ పోలీస్ అకాడమీ డైరక్టర్ అరుణ బహుగుణ, ఏసీపీ లక్ష్మీ ్మ నారాయణ, షాద్‌నగర్ సీఐ సీతారాం, ప్రగతి వెల్ఫేర్ అధ్యక్షులు డా. అలోక్ అగర్వాల్, నరసింగ రావు కుమార్తె మాళవిక మెల్కోటి, ప్రగతి కార్యదర్శి ప్రవీణ్ అగర్వాల్, నూపూర్, అరుణ, ప్రణయ్ బహుగుణ, షాద్‌నగర్ ఎస్ఐ రాజేష్, మూడు గ్రామాల సర్పంచులు, పంచాయతీ సభ్యులు, రిటైర్డ్ ఎంఈఓ గణేష్ కుమార్, రిటైర్డ్ జీహెచ్ఎం రమేష్,, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ సురేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు, ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సిబ్బంది సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ మురళీకృష్ణ, జగదీశ్, ప్రగతి, శ్రీకాంత్, కార్తిక్, తులసి, లావణ్య, శ్రుతి, కడియాల కుంట తాండ డిప్యూటీ సర్పంచ్ తావు సింగ్ నాయక్, వార్డ్ సభ్యులు చాట్ పట రవీందర్ నాయక్, గోపి నాయక్, ప్రియాంక దేవేందర్ నాయక్, మాజీ డిప్యూటీ సర్పంచ్ రెడ్యా నాయక్ అంగన్వాడీ టీచర్ సుజాత, ఆశ వర్కర్ సరిత, శ్రీను నాయక్, చిట్టి నందిని తదితరులు పాల్గొన్నారు.



ఎంపిఒను సన్మానిస్తున్న దృశ్యం

## చిలిపిచెడ్ ఎంపీఓగా మునిరుద్దీన్

**చిలిపిచెడ్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** చిలిపిచెడ్ ఎంపీఓగా మునిరుద్దీన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట్ జిల్లా, నారాయణరావుపేట్ మండలంలో గ్రేడ్1 పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి, పదోన్నతిపై చిలిపి చెడ్ మండల పంచాయతీ అధికారిగా విధుల్లో చేరారు. గ్రామాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం మండల కార్యదర్శులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## శేరిరాంరెడ్డి గూడంలో సమాఖ్య భవన నిర్మాణానికి శ్రీకారం



శేరిరాంరెడ్డి గూడంలో సమైఖ్య భవన నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న దృశ్యం

**చౌటకూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శేరిరాంరెడ్డిగూడంలో మహిళా సమైఖ్య భవన నిర్మాణానికి గ్రామ ఉప సర్పంచ్ చింత చంద్రయ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి భవన నిర్మాణానికి ఆదివారం శ్రీకారం చుట్టారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఉప సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మన్న అనిత వినయ్‌కుమార్, చింత అంజనేయులు ముదిరాజ్, బైరు సంతోష, కాంగ్రెస్ గ్రామ కమిటి ఉపాధ్యక్షులుకలలి రంగాగౌడ్, నాయకులు ఎర్ర నాగభూషణం, బుబాషి శ్రీనివాస్, లక్ష్మీ, బైరు వీరమ్మ, ఎంపల్లి కేశవులు, విఆర్ఎ వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి

..దేశంలోని బాలలందరికి సమాన, నాణ్యమైన విద్యను అందించాలి

**నారాయణఖేడ్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఆదివారం టిఎస్ యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ కూడలియందు గల అంబేద్కర్ విగ్రహానికి పూలహారం వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ జాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి దేశంలోని పిల్లలందరికీ సమానమైన, నాణ్యమైన విద్యను అందించడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని, విద్యలో అసమానతలను సృష్టించి విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటికరణ,కేంద్రీకరణ, కాషాయికరణ చేసే పద్ధతులను ముందుకు తీసుకొచ్చినటువంటి నూతన జాతియ విద్యావిధానం ఎన్.ఇ.పి 2020ని రద్దు చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శిలు బి. ఏసప్ప, నరసయ్య, మరియు నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏసుదాస్, తదితరులు పాల్గొన్నారు .



నివాళి అర్పిస్తున్న టిఎస్‌యూటిఎఫ్ నాయకులు.

## ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం

తుమ్మల పాండురంగారెడ్డి



చైల్డ్ అండ్ న్యూరో హాస్పిటల్ యాజమాన్యానికి అభినందిస్తున్న దృశ్యం

అమీన్ పూర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :నిరుపేదల ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని లాలాబాయి కాలనీలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ ముద్గల ఈశ్వరాలయం ఆలయంలో శ్రీ ఆనంద చైల్డ్ అండ్ న్యూరో హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరాన్ని డాక్టర్ ఆనంద్ కరణం, డాక్టర్ సుష్మ.బి సౌజన్యంతో నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, లాలాబాయి కాలనీ అధ్యక్షుడు అనిల్ అగర్వాల్, హాస్పిటల్ సిబ్బంది, ట్రస్ట్ ప్రతినిధులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయం

ఎమ్మెల్యే సునీత రెడ్డి

**నర్సాపూర్ ఏఫ్రిల్ 19, ప్రభాతవార్త** :గ్రామంలోని ప్రజలకు ప్రజలకు స్వచ్ఛమైన



రుస్తుంపేటలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీత రెడ్డి తో పాటు గ్రామ సర్పంచ్ ఈటూరి వర్ష సుదీప్ తదితరులు

త్రాగునీటిని అందించేందుకు దాతల సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. ఆదివారం నర్సాపూర్ మండల పరిధిలోని రుస్తుంపేట గ్రామంలో ఆర్‌సిటి కంపెనీ ప్రతినిధులు దాతలు సుకుమార్ రెడ్డి శిల్ప ల సహకార తో గ్రామ సర్పంచ్ ఈటూరి వర్ష సుదీప్ ల ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు ఈ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే సునీత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసి వాటర్ ప్లాంటును ప్రారంభించార అనంత అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు సర్పంచ్ వర్ష సుదీప్ ఆధ్వర్యంలో దాత సుకుమార్ రెడ్డి శిల్పల సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు దీంతో గ్రామంలో వేసవికాలంలో సైతం ప్రజలకు త్రాగునీటి సమస్య కొరత ఉండదని అన్నారు ఈ ప్లాంటు ఆటోమేటిక్ గా ఏర్పాటు చేయడంతో ఐదు రూపాయల ప్రజలు ఐదు రూపాయల నాణెము వేసి నీటిని తీసుకోవచ్చు అన్నారు దీంతో గ్రామ ప్రజలకు ఎంతో సౌకర్యం కలుగునుందని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు అంతేగాక రోడ్డు ప్రమాదాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ రోడ్డు నియమావళిని పాటించాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ఆమె పలు సలహాలు సూచనలు చేశారు ఈ మేరకు గ్రామ ప్రజలందరూ ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఈటూరి శివకుమార్ ఉప సర్పంచ్ వీరేశం టిఆర్ఎస్ మండల అధ్యక్షులు భోగ శేఖర్ మున్సిపల్ నర్సాపూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నహీముద్దీన్ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు మధుకర్ రెడ్డి మాజీ సర్పంచులు జితేందర్ రెడ్డి సేనాధిపతి నాయకులు తుంట వినయ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**పాపన్నపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త** :మండల కేంద్రమైన పాపన్నపేటలో ఆదివారం 2014, 15 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సుమారు 11 సంవత్సరాల తర్వాత విద్యార్థులంతా కలిసి ఆటపాటలతో ఆహ్లాదకర వాతావరణంలో గడిపి తమ అనుభూతులను పంచుకున్నారు, ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్, సూర్య కల, అంజగౌడ్,భట్టు నాగరాజు, రాజ్ కుమార్, బాలకిషన్, శ్రీధర్ రెడ్డి, పద్మ సుహాసిని, రజిత, కవిత,శాలిని, దర్శన్, అశోక్,శశికుమార్, వెంకటేశ్వర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.పూర్వ విద్యార్థులు విష్ణు,అక్షయ్, అభిలాష్,రాజు, పృథ్వీ,రమ్య,శృతి,శ్వేత,శ్రీవిద్య తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## దుర్గమ్మ నామస్మరణలో దద్దరిల్లిన ఏడుపాయల

**పాపన్నపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** ముగ్గురమ్మల మూలపుటమ్మ మాయమ్మదుర్గమ్మ....మమ్మేలు మాయమ్మ అంటూ భక్తుల నామస్మరణలతోఏడుపాయల చిట్టడవి దద్దరిల్లింది. ఆదివారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మ వారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లో వేచి ఉండాల్సి వచ్చింది భక్తులు. ఐతే స్థానికులతో పాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఏడుపాయలకు చేరుకొని దుర్గామాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు , దీంతో ఎక్కడ చూసినా భక్తుల తో కిటకిటలాడింది , ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం కుంకుమార్చనలు, తల నీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు, ఇందులో భాగంగా వేద పండితులు శంకర శర్మ, పార్థివ్ శర్మ, రాము, నాగరాజు, రాజశేఖర్ శర్మ తదితరులు ప్రత్యేక పూజలు



ఏడుపాయల వనదుర్గాదేవి



క్యూలైన్‌లలో భక్తులు

నిర్వహించగా, భక్తులకు ఇబ్బందులు రాకుండా ఏడుపాయల నూతన ఈవో వీరేశం ఆలయ సిబ్బంది, సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, బ్రహ్మాచారి, నర్సింలు, బత్తినీ రాజు,వరుణ చారి,నరేష్, తదితరులు ఏర్పాట్లు చేయగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తగిన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

## భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్

**నారాయణఖేడ్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** నారాయణఖేడ్ పట్టణంలోని రాయిపల్లి రోడ్ సమీపంలోని పంచగామ కమ్మాన్ వద్ద బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబా సెంటర్ ఫౌండేషన్ స్టోన్ లేయింగ్ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్‌లు హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కేంద్రాలు సమాజంలో శాంతి, సద్భావనలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. బ్రహ్మకుమారీస్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ కేంద్రం ద్వారా ప్రజలకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు తీరీ ప్రతిమా బేహెన్, తీరీ చోటా లాల్ భాయ్ పాల్గొని ఆశీర్వచనాలు అందించారు. అనంతరం బ్రహ్మ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కార్.

భోజనం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ శేట్, సంగమేష్ పటేల్, అడివప్ప, శివకుమార్ స్థానిక ప్రజలు, భక్తులు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 19,ప్రభాతవార్త :** విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని టిపిపి సభ్యులు, బిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం అన్నారు. సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులను కౌన్సిలర్ ఎం.డి.రియాజుద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఉత్తమ విద్యార్థులను సత్కారించి మాట్లాడారు. విద్యార్థులతో పాటు నేటీ యువత డ్రగ్స్,గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. చదువుతోనే కుటుంబాల్లో వెలుగులు నిండుతాయని ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని పెట్టుకుని లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. కౌన్సిలర్ ఎం.డి.రియాజుద్దీన్ మాట్లాడుతూఉన్నత విద్యను అభ్యసించాలనుకునే



ఇంటర్ ఉత్తమ విద్యార్థులను సత్కరిస్తున్న టిపిసిసి సభ్యులు, బిఎన్ఆర్‌కెస్ అధ్యక్షులు చంద్రం

విద్యార్థులకు ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో జుబేర్ హుస్సేన్‌సాబ్, మాషూక్ రబ్బానీ, రవితేజ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు మహాత్మ బసవేశ్వరుడి 893వ జయంతి

**సదాశివపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** సోమవారం నాడు ఘనంగా నిర్వహించనున్నట్లు వీరశైవ లింగాయత్ సమాజం ఎడ్ల బజార్ అధ్యక్షుడు గంధిగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం ఏడు గంటలకు స్వామివారికి రుద్రాభిషేకం చేయబడునని అలాగే ఎనిమిది గంటల 30 నిమిషాలకు ధ్వజారోహణ కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. అనంతరం మహాత్మా బసవేశ్వరుడిని స్మరిస్తూ భక్తులు, లింగాయత్ వీరశైవ సమాజం సభ్యులు అందరూ కలిసి సామూహికంగా ప్రార్థన చేస్తామని సమాజ ప్రధాన కార్యదర్శి సింధోల్ వినోద్ కుమార్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా బసవ జయంతి ఉత్సవాలను ప్రతి గ్రామ, మండల, జిల్లా కేంద్రాలలో అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు జిల్లా గౌరవ సలహాదారు మాజీ ప్రధాన కార్యదర్శి అనిమిశెట్టి జయప్రకాష్ తెలిపారు ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ 12వ శతాబ్దపు మహానుభావుడు అయిన బసవేశ్వరుడు గొప్ప సామాజిక సంస్కర్త,,తత్వవేత్త అని ఆయన సమ సమానత్వానికి ప్రత్యేకతగా నిలిచిన మహానుభావుడని జయ ప్రకాష్ అన్నారు. కుల వ్యవస్థ అంటరానితనం అనే అంధకారాన్ని రూపుమాపడానికి ధైర్యంగా పోరాడిన వ్యక్తి బసవేశ్వరుడు అని ప్రతి వ్యక్తి శ్రమకు గౌరవం ఇచ్చి అందరూ సమానులు అనే భావనను సమాజంలో కి తీసుకువెళ్లిన గొప్ప సంస్కర్త అని అన్నారు. ఈ ఉత్సవాలను దేశంలోని అనేక రాష్ట్రాలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు అలాగే



బసవ జయంతి ఉత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు అందజేసిన ఎడ్లబజారు వీరశైవ సమాజం...

సదాశివపేటలో కూడా లింగాయత్ సమాజం వారు నిర్వహించే బసవ జయంతి ఉత్సవ కార్యక్రమాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపను పొందగలరని ఎడ్లబజార్ వీరశైవ సమాజం సభ్యులు తరపున కోరుతున్నట్లు కార్యవర్గం తెలిపింది. ఈ ఉత్సవాలలో భాగంగా సాయంత్రం 6 గంటలకు మహాత్మ బసవేశ్వర శోభాయాత్ర సదాశివపేట నుండి పురవీధుల గుండా అంగరంగ వైభవంగా జరుగుతుందని అలాగే రాత్రి 9 గంటలకు డోలారోహణ కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని ప్రధాన కార్యదర్శి సిందోలు వినోద్ కుమార్ తెలిపారు.

## నేడు తెలంగాణ రైతు సంఘం జిల్లా మహాసభలు

**కొండాపూర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** తెలంగాణ రైతు సంఘం జిల్లా మూడో మహాసభలు నేడు ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులను కలుసుకొని మహాసభలను జయప్రదం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు.జిల్లా అధ్యక్షులు కే. రాజయ్య, సహాయ కార్యదర్శి రమేష్ గౌడ్ కరపత్రాలు పంపిణీ చేస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో రైతుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ రైతులకు అండగా నిలుస్తున్న సంఘం తెలంగాణ రైతు సంఘమని తెలిపారు.ఈ మహాసభలకు రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర ప్రజాసంఘాల ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరవనున్నారని పేర్కొన్నారు. మహాసభలో రాబోయే రోజులలో రైతుల సమస్యలపై



మహాసభకు సంబంధించిన కార్డును విడుదల చేస్తున్న దృశ్యం

చర్చించడంతో పాటు భవిష్యత్ కార్యాచరణను రూపొందించడం, నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు.అందువల్ల జిల్లాలోని రైతులందరూ భారీగా పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్, మధుకర్, రాజు, సంజీవులు, యేసయ్య, మానేయ, సాయిలు పాల్గొన్నారు.



నాచగిరి క్షేత్రంలో బారులుతీరిన భక్తులు

## నాచగిరి క్షేత్రంలో భక్తుల సందడి

**వర్గల్, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహస్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. విద్యార్థులకు సెలవులు రావడంతో పాటు ఆదివారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి బి.రంగాచారి ఆధ్వర్యంలో సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు.

## రాజకీయాల్లో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పించాలి



లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న ఆర్యవైశ్య నాయకులు

**వర్గల్, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తేవడంతో పాటు ఆర్యవైశ్యులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని రాష్ట్ర పారిశ్రామిక సంస్థ మాజీ చైర్మన్, ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. ఆదివారం నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సేవా కార్యక్రమాల్లో నిత్యం ముందుంటున్న ఆర్యవైశ్యులకు సామాజిక భద్రత అవసరం కాగా, ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ప్రధానంగా చట్టసభల్లో రాజకీయ ప్రాతినిధ్యం లోపించిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్యవైశ్యులు ముందుండాలని ఆకాంక్షించారు. కాగా మొదట ఆర్యవైశ్య జిల్లా మహిళా విభాగం రూపొందించిన వాసవి మాత పారాయణం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, రాష్ట్ర మహాసభ కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నాకర్, అన్నదాన సత్ర చైర్మన్ కొమురవెల్లి శంకరయ్య, మండల శాఖ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటయ్య, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి హరినాథ్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షుడు మాధవి, ప్రధాన కార్యదర్శి లత తదితరులు పాల్గొన్నారు.

## అమరవాది లక్ష్మీనారాయణకు ఘన సన్మానం



అమరవాది లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న గజ్వేల్ ఆర్యవైశ్య నాయకులు

**గజ్వేల్, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త):** ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్య మహాసభ అని, ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, గోలి సంతోష్‌లు మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికై మొదటిసారి గజ్వేల్‌కు వచ్చిన లక్ష్మీనారాయణకు ఘన సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు గంప శ్రీనివాస్, అయిత రత్నాకర్, ఆంజనేయులు, సముద్రాల హరినాథ్, నవీన్‌కుమార్, నంగునూరి సత్యనారాయణ, మహంకాళి శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, సిద్ధి బిక్షపతి, ఎర్రం శ్రీనివాస్, గంగిశెట్టి వెంకటేశం, కొమరవెల్లి శంకరయ్య, ఉప్పల కృష్ణమూర్తి, ఉమేష్, కైలాస ప్రశాంత్, కాశీనాథ్, నేతి సంతోష్, ప్రసాద్, నితీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## టివైఆర్ నాలెడ్జ్ సెంటర్‌లో అవగాహన

**గజ్వేల్, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని టివైఆర్ ఫౌండేషన్ మరియు నాలెడ్జ్ సెంటర్‌లో ఆదివారం స్కిల్స్ రిక్వైర్డ్ ఫర్ జాబ్స్ ప్లేస్మెంట్స్ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైద్రాబాద్ నుండి లెక్చరర్ ఆఫ్ మ్యాథమెటిక్స్ ఫార్మర్ హెడ్ ప్లేస్మెంట్స్ జె.రాగసుధ, కెరియర్ గైడెన్స్, ఇంటర్వ్యూస్, ప్లేస్మెంట్స్ గురించి జె.శివసాయినాథ్‌లు హాజరై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిఎంఆర్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్ కరస్పాండెంట్ వంటేరు గోపాల్‌రెడ్డి పాల్గొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే అంశంపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంపిటేటివ్ ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు మాట్లాడుతూ టివైఆర్ లైబ్రరీ అండ్ నాలెడ్జ్ సెంటర్ మాకు ఎంతో ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు..

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరుఏప్రిల్ 19,ప్రభాత వార్త** :పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో మురళీకృష్ణ బెండపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారం భిం చారు . ప్రజల కోసం ఉచిత వైద్య శిబి రాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సునీత కృష్ణం రాజు, కృష్ణం రాజు, శ్రీధర్ చారి, నర్రా బిక్షపతి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



ఉచిత వైద్యం శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## సిద్దిపేట మట్టి బిడ్డ ఇండియా టీమ్‌లో ఆడాలన్నదే నా కల

-అప్పుడే సిద్దిపేట స్టేడియానికి సార్థకత
-క్రికెట్‌లోనే ఆల్ రౌండ్ కాదు నిజ జీవితంలో సైతం యువత ఆల్ రౌండర్‌గా ఎదగాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:** సిద్దిపేట మట్టి బిడ్డ ఇండియా టీమ్‌లో ఆడలన్నదే నా కల...అప్పుడే సిద్దిపేట స్టేడియానికి సార్థకత అన్ని...ఇండియా టీమ్‌లో ఆడాలి..బ్లూ జర్సీ వేసుకోవాలన్నదే నా తపన అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని స్టేడియంలో కెసిఆర్ ట్రోఫి క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో పాల్గొని విజేతలకు కప్‌ను అందజేసి మాట్లాడారు.ఇండియా టీమ్‌ను గెలిపించిన తిలక్ వర్మ సైతం సిద్దిపేట స్టేడియంలో క్రికెట్ ఆడారని గుర్తు చేశారు.సిద్దిపేట నుండి ఎంతో మంది క్రీడాకారులు, రంజిలకి, రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక అయ్యారని తెలిపారు.



క్రికెట్ ట్రోఫి విజేతలకు కప్ అందజేస్తున్న హరీష్‌రావు

వచ్చే కెసిఆర్ ట్రోఫికి ఉమేన్స్ క్రికెట్ ట్రోఫి ఏర్పాటు చేస్తామన్నారు.మహిళల్లో సైతం క్రీడా స్ఫూర్తిని చాటుదామన్నారు.క్రికెట్‌లోనే ఆల్ రౌండ్ కాదు నిజ జీవితంలో సైతం యువత ఆల్ రౌండర్‌గా ఎదగాలన్నారు.

చదువులోనైనా ఆటల్లోనైనా ఉద్యోగంలోనైనా నిరంతర సాధన అవసరమన్నారు. క్రికెట్ అంటే కేవలం ఒక ఆట మాత్రమే కాదు ఒక కమ్యూనిటీ అన్నారు. అందరూ కలిసికట్టుగా ఉంటేనే గెలుపు సాధ్యమవుతుందని క్రికెట్ చాటి చెబుతుందన్నారు.

ట్రోఫిలో 92 టీమ్స్ 1380 క్రీడాకారులు 23 రోజులు పాటు సాగిందన్నారు. విన్నర్స్ లక్ష,రన్నర్స్‌కి రూ.50 వేల నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు.పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ఫెయిల్ అవుతే అందరం చాలా బాధ పడ్డామన్నారు.

పురుషులతో సమానంగా మహిళలు అంతర్జాతీయ స్థాయిలో అద్భుతంగా క్రికెట్ ఆడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, మాజీ సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.


స్లాబు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

## ఇందిరమ్మ ఇళ్ల స్లాబు పనులు ప్రారంభం

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్, 19,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పద్మారం గ్రామానికి చెందిన బొమ్మగళ్ల దివ్య వెంకటేష్ ఇళ్ల స్లాబు పనులను షాద్‌నగర్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిట్ట రజిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు మేలు చేసేందుకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నవీన్‌గౌడ్, చెన్నిగారి నర్సింలు, కృష్ణయ్య, నర్సింలు, బొమ్మగల శ్రీను, బొమ్మగాళ్ల రమేష్ ,వెంకటేష్, బొమ్మగాళ్ల నర్సింలు, రమేష్, నర్సింలు, కావాలి రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అయ్యప్ప ప్రసాదం అందజేస్తున్న కాంగ్రెస్ నేతలు.

## అయ్యప్ప ఆశీస్సులు అందరిపై ఉండాలి

**ఎమ్మెల్యేకు అయ్యప్ప ప్రసాదం అందజేసిన కాంగ్రెస్ నేతలు**

**నందిగామ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** లోక కళ్యాణం కోసం అవతరించిన హరిహర పుత్రుడు అయ్యప్ప ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకాంక్షి ంచారు. నందిగామ మండలం బండోని గూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత పసుల బుచ్చయ్య, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగూడెం రాజు లు శబరిమల అయ్యప్ప దైవదర్శనం అనంతరం ఆదివారం ఎమ్మెల్యేకు అయ్యప్ప ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తిమార్గం ద్వారానే ముక్తి మార్గం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని కోరారు.

## అంబేద్కర్ నగర్‌లో వృద్ధుడు అదృశ్యం

**మిస్సింగ్ కేసు నమోదు**



**జవహర్ నగర్, ఏప్రిల్ 19,ప్రభాత వార్త:** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి నగర్, అంబేద్కర్ నగర్‌కు చెందిన వారంది గౌరమ్మ వయస్సు 56 తన భర్త పాండు వయస్సు 66 తో కలిసి అంబేద్కర్ నగర్‌లో నివసిస్తున్నారు. గౌరమ్మ సమీపంలోని రోజ్ ఫ్లవర్ ఫంక్షన్ హాల్ వద్ద ఉన్న బేకరీలో పని చేస్తుండగా, పాండు చిన్న చిన్న పనులు చేస్తూ ఇంట్లోనే ఉంటున్నారు. గౌరమ్మ పనికి వెళ్లగా, ఆ సమ యంలో పాండు ఇంట్లో ఒక్కడే ఉన్నారు. పని ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చిన గౌరమ్మకు తన భర్త కనిపించలేదు. వెంటనే తన కుమారుడు సాయి కిరణ్‌కు సమాచారం ఇవ్వగా,అతనికీ సమాచారం లేదని తెలిపాడు. వెంటనే కాలనీ పరిసరాలు, బంధువుల వద్ద వెతికినా పాండు ఆచూకీ లభించలేదు.ఆయన మొబైల్‌కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్‌లో ఉన్నట్లు తెలిసింది.దీనితో గౌరమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఉచిత ఖత్నా క్యాంపు విజయవంతం


ఉచిత ఖత్నా శిబిరంలో చిన్నారులకు శస్త్రస చికిత్సలు చేస్తున్న వైద్యులు

**కొడంగల్,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** కొడంగల్ పట్టణంలోని షాబజారులో ఖమర్ మంజిల్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత ఖత్నా క్యాంపు విజయవంతమైనట్లు మైనార్టీ నాయకులు ఎస్ఎం.గౌసన్ తెలిపారు.శిబిరంలో కొడంగల్ నియోజకవర్గంలోని 41 మంది చిన్నారులకు వైద్యులు శస్త్ర చికిత్సలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొహమ్మద్ యూసుఫ్,నయూం,ఇంతియాజ్,మొహమ్మద్ సలీం,మునీర్, అసీఫ్‌ఖాన్,అబ్దుల్ కరీం,షేక్ ఆదిల్,వాహెద్,రహీం,మొహమ్మద్ సిరాజుద్దిన్,ముర్షద్,ముశ్రాఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 24న ఛలో ఫతేపూర్ గోడపత్రిక ఆవిష్కరణ

**శంకర్‌పల్లి ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్ వార్డ్ లో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం ఏప్రిల్ 24న నిర్వహించబోయే మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ చలో ఫతేపూర్ గోడపత్రిక కార్యక్రమం ఆవిష్కరించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలంలోని ఫతేపూర్ గ్రామంలో ఏప్రిల్ 24 శుక్రవారం రోజున సాయంత్రం 4 గంటలకు అంబేద్కర్ యువజన సంఘము ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమనికి తెలంగాణ రాష్ట్ర శాసన సభపతి గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేనా బీమ్ భరత్, మాజీ గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ధర్మనగారి వెంకటరెడ్డి అతిథులుగా విచేయుచున్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మండల నాయకులు, అంబేద్కర్ సంఘ సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఉద్యోగినుల వసతి గృహం స్థల మార్పుపై కలకలం

**జవహర్ నగర్,ఏప్రిల్ 19, ప్రభాత వార్త:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జిహెచ్ఎంసి పరిధిలోని జవహర్ నగర్‌లో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ స్థల కేటాయింపు విషయంలో పలునాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో ఈ హాస్టల్ నిర్మాణానికి సర్వే నెంబర్ 647లో భూమి కేటాయించగా, తాజాగా ఆ కేటాయింపును సర్వే నెంబర్ 646కు మార్చడం వివాదానికి దారితీసింది.ఈ స్థల మార్పుపై స్థానిక ప్రజాసంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పారదర్శకత లేకుండా తీసుకున్న ఈ నిర్ణయంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులపై ఆరోపణలు చేస్తున్నారు.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి, ఏవైనా అవినీతి లేదా అవకతవకలు జరిగి ఉంటే వాటిని బహిర్గతం చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని స్పష్టమైన వివరణ ఇవ్వాలని అధికారులను కోరుతున్నారు.ఇదిలా ఉండగా, ఈ వివాదంపై అధికారుల స్పందన కోసం స్థానికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# క్రీడలతోనే ఆరోగ్యం..ఆనందం

**నందిగామ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**

క్రీడలతో దేహధారుఢ్యంతో పాటు మానసిక ఆనందం పెంపొందుతుందని నందిగామ ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం నందిగామ మండలం పిట్టలగూడెం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు గంగిశెట్టి సరిత మురళి ఆధ్వర్యంలో పిపిఎల్ 9 క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మాజీ ఎంపిటిసి దేపల్లె కుమార్ గౌడ్, షాద్ నగర్ మార్కెట్ డైరెక్టర్ సి నర్సింలు, వార్డు సభ్యులు బొమ్మగళ్ళ నర్సింలు ,అగ్గి సూరి, చించేటి శివ,జి శ్రీశైలం,నాయకులు శ్రీకాంత్,రఘు,పవన్,మల్లేష్, రవి,యువ నాయకుడు కొమ్ము సాయి ,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


పిట్టలగూడెంలో బిపిఎల్ 9 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న ఉపసర్పంచ్.

## వెంకటాద్రి టౌన్‌షిప్‌లో ఎస్‌వైఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



చౌదరిగూడ వెంకటాద్రీ టౌన్‌షిప్‌లో ఎస్‌వైఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి, ట్రస్టు ప్రధాన కార్యదర్శి సందీప్‌రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 19, ప్రభాత వార్త:** మండు వేసవిలో దాహార్తులకు దప్పిక తీర్చడమే లక్ష్యంగా ఎస్‌వైఆర్ ట్రస్టు పనిచేయడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పోచారం డివిజన్ చౌదరిగూడ వెంకటాద్రీ టౌన్‌షిప్‌లో ఆదివారం ఎస్‌వైఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎస్‌వైఆర్ ట్రస్టు ఈ ప్రాంత ప్రజలకు పలు విధాలుగా సేవలు అందించడం మంచి పరిణామమని అన్నారు. ట్రస్టు చైర్మన్ సామల యాదిరెడ్డి, బిఆర్ఎస్ యువ నాయకుడు ట్రస్టు ప్రధాన కార్యదర్శి సామల సందీప్‌రెడ్డిలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, మాజీ కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు ఓరుగంటి వెంకటేశ్ గౌడ్, వంగూరి శివశంకర్, నాయకులు సామల బుచ్చిరెడ్డి, అబ్బవతి నర్సింహ, మాజీ వార్డు సభ్యులు మంద స్వామిదాస్, శేఖర్‌రెడ్డి, దుర్గారాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులు నష్టపోవద్దు

**పరిగి,ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** రైతులు కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు దళారులకు అమ్ముకొని నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు.

అదివారం మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డులో స్థానిక నాయకులతో కలిసి మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దిగుబడి నాణ్యతను పరిశీలించారు.మద్దతు ధరతోనే రైతులకు మేలు జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పరుశరాంరెడ్డి,ఆత్మ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్, పార్టీ అధ్యక్షులు కృష్ణ, జిల్లా డిసిఎంఎస్ అధికారి వెంకటరమణా రెడ్డి,మార్కెట్ కమిటివైస్ చైర్మన్ అయూబ్,మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

# సర్దార్ పాపన్న బహుజన నాయకుడు

నేటి సమాజం ఆదర్శంగా ఆయనను తీసుకోవాలి

**తలకొండపల్లి ఏప్రిల్ 19 , ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాన్ని ఏలిన సర్దార్ పాపన్న గౌడ్ బహుజన నాయకుడని అతన్ని ఆదర్శంగా నేటి సమాజం అతన్ని ఆదర్శంగా నేటి సమాజం తీసుకోవాలని మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్, మాజీ మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ లు ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్ హైదరాబాద్ సమీపంలోని గోల్కొండ రాజులను ఎదిరించి దళిత బహుజన రాజ్యాన్ని స్థాపించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఆయన అడుగుజాడలో నేటి సమాజం ముందుకెళ్లాలని ఈ సందర్భంగా ఆయన చెప్పుకోచ్చారు. అంతకుముందు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం శుభపరిణామని, అతని జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన చెప్పుకోచ్చారు అనంతరం అతని విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు టి ఆచారి, మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ ఎంపీపీసీఎల్ శ్రీనివాస్ యాదవ్, సదానందం గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షులు బాల కుమార్ గౌడ్, రాఘవేంద్ర గౌడ్, కృష్ణ గౌడ్, మాజీ ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ లు లలిత జోతయ్య, రమేష్ యాదవ్, రవి గౌడు తో పటాయ గ్రామాల గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన గ్రామ కమిటీల ఏర్పాటుకు శ్రీకారం

**ధారూర్, ఏప్రిల్ 19, ప్రభాత వార్త:** వికారాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష ్యంగా క్షేత్రస్థాయిలో కసరత్తు ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్, స్థానిక ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు, ధారూర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో నూతన గ్రామ కమిటీల ఏర్పాటుకు నాయకులు శ్రీకారం చుట్టారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం ప్రధాన కార్యదర్శి చామల రఘుపతి రెడ్డి, డిసిసి వికారాబాద్ జనరల్ కార్యదర్శి బాబా ఖాన్, ధారూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాన్ సింగ్, మాజీ జడ్పీటీసీ కుక్కింద రాములు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ జైధుపల్లి హన్మంతు రెడ్డిల ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ కొనసాగుతోంది.ఆదివారం మండల పరిధిలోని గడ్డమీదిగంగారం, నాగసముందర్, అల్లాపూర్, రుద్రారం, గట్టెపల్లి, రాంపూర్ తాండ గ్రామాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పార్టీ అభివృద్ధికి తోడ్పడే నిజమైన కార్యకర్తలను గుర్తించి కమిటీల్లో అవకాశం కల్పిస్తామని తెలిపారు. గ్రామాల్లోని ప్రతి కార్యకర్త అభిప్రాయాన్ని గౌరవిస్తూ, అందరి ఏకాభిప్రాయంతో యాక్టివ్‌గా పనిచేసే వారినే ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ యంత్రాంగాన్ని మరింత పటిష్టం చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బుజ్జయ్య గౌడ్, వికారాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి సిద్దునూరి యాదగిరి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రమేష్ కృష్ణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు గఫార్, ప్రకాశ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ మద్దతును తెలిపారు.

## ఉన్నత శిఖరాలకు చేరాలంటే విద్య ద్వారానే సాధ్యం

**కేశంపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలంటే అది కేవలం విద్య ద్వారానే సాధ్యమవుతుందని తొమ్మిది రేకుల సర్పంచ్ బీస కవిత కరుణాకర్ రెడ్డి అన్నారు. కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన విద్యార్థినిలు ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచారు. మారుమూల గ్రామ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన రాఘపురం సుజాత, సుభాన్ రెడ్డి దంపతుల కూతురు వరలక్షి ్మ 465 మార్కులు సాధించగా, గుత్తి పద్మ, పాండు దంపతుల కూతురు శ్రీవాణి 463 మార్కులు సాధించి గ్రామానికి గౌరవం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత కరుణాకర్ రెడ్డి దంపతులు విద్యార్థినులను శాలువాలతో సత్కరించి అభినందించారు.ఇలాంటి ప్రతిభను ప్రోత్సహిస్తూ ఖమ్మంకు చెందిన ప్రముఖ వ్యక్తి కె. రవికుమార్ ఒక్కొక్క విద్యార్థినికి రూ.5,000 వేల రూపాయల చొప్పున నగదు బహుమతిని అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఉదితవత్ రవి నాయక్, వార్డు సభ్యులు పోగుల నర్సింలు, నరేష్, కందెన సంతోష, ప్రేమలత, యాదయ్య, మాజీ ఎంపీటీసీ రంగయ్య, చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి, రాఘవాచారి, గుత్తి శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, నిరంజన్, సంజీవరెడ్డి, నరసింహ రెడ్డి, కొమురె మల్లేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తెలంగాణ ఏర్పాటును అడుగడుగునా అడ్డుకుంది

**షాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** బీజేపీ ప్రభుత్వం రాజకీయ కుట్రతోనే మహిళా బిల్లుకు లింక్ పెట్టి డిలీమిటేషన్ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిందని టిపిసిసి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ అశ్వక్ అలీ ఆరోపించారు. మహిళా బిల్లును ప్రత్యేకంగా ప్రవేశ పెడితే ఏకగ్రీవంగా ఆమోదించబడేదని తెలిపారు. మహిళా బిల్లు పాస్ కావాలని బీజేపీ ఎంత మాత్రం లేదని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, దక్షి ణాది రాష్ట్రాల ప్రాధాన్యత తగ్గించడం కోసమే డిలీమిటేషన్ బిల్లు తీసుకువచ్చిందని ఆరోపించారు.


అశ్వక్ అలీ

డిలీమిటేషన్ ద్వారా దక్షి ణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును బీజేపీ నాయకులు అడుగడుగునా అవమానిస్తున్నారని, తెలంగాణ ప్రజల పోరాటాన్ని కించపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడిన రోజును బ్లాక్ డే అని, ఇండియా పాకిస్తాన్ ను విడగొట్టినట్టు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లను విడగొట్టారనే దుర్మార్గపు మాటలతో తెలంగాణపై విషం చిమ్ముతున్నారని ఆరోపించారు. తెలంగాణ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు కాస్తంతా కూడా సిగ్గులేదని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం గడిచిన 12ఏళ్లలో తెలంగాణకు అదనంగా ఒక్క రూపాయి ఇవ్వలేదని, ఒక్క ప్రాజెక్టు కేటాయించలేదని అన్నారు. బీజేపీ ప్రతిదీ రాజకీయ ప్రయోజనాల కోసమే తప్ప మహిళలు, పేద ప్రజల అభివృద్ధి కోసం కాదని తెలియజేసినారు.

రైతులను అన్ని రకాలుగా

## దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**తలకొండపల్లి ,ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులను అన్ని రకాలుగా దగా, మోసానికి గురిచేస్తుందని, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలో పరిధిలో రైతుల పంటలను కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల్ వెంకటేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న వేసుకున్న రైతులతో వారు ముచ్చటించారు. ఈ సందర్భంగా రైతుబంధు వస్తుందా అని ? కరెంటు ఏ విధంగా ఉందని? రైతులని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో రైతులు సుభిక్షంగా ఉండేవారని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలకు చేతలకు పొంతన లేకుండా ఉందని, ఏ గ్రామంలో 100 రుణమాఫీ జరగలేదని, అరకు ర నిధులతో రైతుబంధు వేశారని ఆయన విమర్శించారు. రైతుల మేలు కోసం కరెంటు కెసిఆర్ ఆయంలో 24 గంటలు ఉచిత కరెంటు అందజేశామని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల కేవలం ఆరు ఏడు గంటలు మాత్రమే కరెంటుఇస్తున్నట్లు ఆయన తెలిపారు. గత రెండున్నర సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్కటి సాధించకపోగా రాష్ట్ర ప్రజలను అన్ని రకాలుగా దగా చేశారని, ప్రతి ఒక్కరు మల్లి కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు.

రాష్ట్రంలోని ప్రజలందరికీ వృత్తుల వారిగా సబ్సిడీలు అందజేసిన ప్రస్తుతం ఏ ఒక్కటి అమలు కావడం లేదని, గతంలో భూముల ధరలకు రెక్కలు వచ్చేవని ప్రస్తుతం భూములు కొనేవారు లేరని ఆయన అన్నారు.ఇప్పటికైన ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని,ఆయన డిమాండు చేశారు.ఈ కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మాజీ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్,మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,తలకొండపల్లి సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కటికల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ జ్యోతయ్య,నరసింహ,తటితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణ చేస్తున్న ట్రాక్టర్ సీజ్

**..ఎస్ఐ ప్రశాంత్‌వర్ధన్**


సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్

**పెద్దేముల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఇసుక అక్రమ రవాణ చేస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి ఒకరిపై కేసునమోదు చేసిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోచోటుచేసుకుంది. ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం..ఆదివారం తెల్లవారు జామున పెద్దేముల్ ఎస్ఐ, పోలీస్ సిబ్బందితో చైతన్యనగర్ గ్రామశివారులో బీట్ డ్యూటి నిర్వహిస్తుండగా, అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించి పట్టుకున్నారు. సరైన పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నందుకు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## నేడు రైతు నేస్తం

**..మండల వ్యవసాయ అధికారి పవన్ ప్రీతమ్**

**పెద్దేముల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఈ నెల 20న (నేడు) మండలంలోని పెద్దేముల్, మంబాపూర్, తట్టెపల్లి రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి పవన్ ప్రీతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సాయిల్ హెల్త్ వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం, అగ్రిస్టాక్ రిజిస్ట్రేషన్‌పై రైతులకు అవగాహన, సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా 2వ విడత రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుందని అన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, రైతులు హాజరు కావాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

**ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**


సిసి రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**కుల్కచర్ల,ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి జరుతున్నాయని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. అదివారం మండల కేంద్రంలోని ఆర్‌టిసి బస్టాండ్ అవరణలో స్థానిన నాయకులతో కలిసి సిసి రోడ్డును రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ధనిక రాష్ట్రాన్ని అప్పులకుంపటిలోకి నెట్టారని, పది సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు, ఇండ్లు లేని పేదలకు ఇల్లు ఇవ్వలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంత్సరాల పాలనో రైతులకు 2 లక్షల రుణ మాఫీ, సాగు నీటి కాల్వల అభివృద్ధి, రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్లు, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం, పంపిణీ,మహిళలకు ఉచిత బస్సు పథకాలు ప్రవేశ పెట్టి అమలుచేస్తుందని అన్నారు. పరిగి నియోజక వర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తెచ్చి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలోడిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజనేయులు పాంబండ ఆలయ ఛైర్మన్ మహిపాల్ రెడ్డి,ఆయా గ్రామా సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## గొడవపడి ఇంటి నుంచి వెళ్లిన భర్త అదృశ్యం

**జవహర్ నగర్, ఏప్రిల్ 19. ప్రభాతవార్త:** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ,భరత్ నగర్ జమ్మిగడ్డకు చెందిన రేవు శివాని వయస్సు 23 తన భర్త రామస్వామితో కలిసి నివసిస్తోంది. వీరిద్దరూ మూడు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకుని, ప్రస్తుతం రెండేళ్ల పాపకు తల్లిదండ్రులుగా ఉన్నారు. రామస్వామి వయస్సు 26 తన భార్య శివానితో గొడవపడి ఇంటి నుండి బయటకు వెళ్లిపోయాడు. అనంతరం అతను ఇంటికి తిరిగి రాకపోవడంతో, శివాని అతని మొబైల్‌కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్‌లో ఉన్నట్లు తెలిసింది.



దీంతో శివాని తన భర్త కోసం బంధువుల ఇళ్లలో మరియు పరిచయస్తుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు.శివాని ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

### వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా ఇస్నాపురం మాణిక్యంగౌడ్

**పూడూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శిగా పూడూరు మండలం చెన్‌గోముల్ గ్రామానికి చెందిన ఇస్నాపురం మాణిక్యంగౌడ్ ఎంపికయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తారాసింగ్ చేతులమీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా మాణిక్యంగౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంఉంచి జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పిసిసి అధ్యక్షుడు మహేష్‌గౌడ్,వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు దారాసింగ్,స్థానిక ఎమ్మెల్యే,మాజీ డిసిసి అధ్యక్షులు టి రాంమోహన్ రెడ్డి,పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతిఇంటికి తీసుకువెళ్లి జిల్లాలోకాంగ్రెస్‌పార్టీ భలోపేతానికి నిర్విరామంగా కృషిచేస్తానని తెలియజేశారు.మండలంలోని అన్నిగ్రామాల్లో అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎం భగవాన్‌దాసు,మాజీ ఉప సర్పంచ్ జె లింగప్ప,మండల కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు రామస్వామి,కె సుధాకర్‌గౌడ్,వి యాదగిరిగౌడ్, నవీన్‌కుమార్,సుధాకర్,శంకర్,బి నర్సింలు,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


వికారాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు దారాసింగ్‌నుండి నియామక పత్రాన్ని స్వీకరిస్తున్న ఇస్నాపురం మాణిక్యంగౌడ్ తదితరులు

## అరుణ్ గురుస్వామికి శేష్టాచార్య అవార్డు-2026 ప్రదానం

**జవహర్ నగర్, ఏప్రిల్ 19,ప్రభాత వార్త:** ధర్మ ప్రచారం మరియు ఆచరణలో అంకితభావంతో సేవలందిస్తున్న అరుణ్ గురుస్వామికి 2026 సంవత్సరానికి గాను శేష్టాచార్య అవార్డు ప్రదానం చేయడం శుభపరిణామమని కాప్రా మండలం సాయి నగర్ సాయి మాల అయ్యప్ప దేవస్థానం చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి తెలిపారు.ఆదివారం కౌకూర్‌లోని శ్రీ శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య మఠంలో ఈ అవార్డు ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా రేగళ్ల సతీష్ రెడ్డి అరుణ్ గురుస్వామిని పాదాభివందనం చేసి ఆయన సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బాలానగర్ అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ ఘనసాల జంగయ్య, ఫతేనగర్‌కు చెందిన శ్రీ రమణ గురుస్వామి, కేరళ గాన కోకిల రాజు గురుస్వామి, గంగాధర్ గురుస్వామి, శ్రీకాంత్ స్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే అయ్యప్ప మాల ధారణ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

